RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 119 శుక్రవారం ఫిబ్రవరి 21 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# అవినీతిదందా...?
## కోదాడ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో




**-రిజిస్ట్రేషన్‌కో రేటు..! సూర్యాపేట జిల్లా కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా...?**

**-కోదాడ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. అడిగినంత ఇస్తే కానీ ఇళ్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కావడం లేదు...?**

**-ఔట్ సోర్సింగ్ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ముడుపులను పుచ్చుకుంటున్నారు అని జిల్లాలో గుసగుసలు...?**

**-కొన్ని పెద్ద రిజిస్ట్రేషన్లపై ఏకంగా రూ.100000 లక్షపైనే దండుకుంటున్నట్లు సమాచారం.**

**-రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు ఎస్ఆర్వో, సిబ్బంది వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ పని పూర్తవుతోంది**

స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం 2 ఫిబ్రవరి 21(మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక):రిజిస్ట్రేషన్‌కో రేటు..! కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా కోదాడ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. అడిగినంత ఇస్తే కానీ ఇళ్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కావడం లేదు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ముడుపులను పుచ్చుకుంటున్నారు అని జిల్లాలో గుసగుసలు. కొన్ని పెద్ద రిజిస్ట్రేషన్లపై ఏకంగా రూ.లక్షపైనే దండుకుంటున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు ఎస్ఆర్వో, సిబ్బంది వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ పని పూర్తవుతోంది. కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అన్నీ సక్రమంగా ఉన్నా.. ఏదో ఒక తిరకాసు పెడుతూ రూ.10000 వేల నుంచి రూ.40000 వేల వరకు, కొన్ని పెద్ద రిజిస్ట్రేషన్లపై ఏకంగా రూ.100000 లక్షపైనే దండుకుంటున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు ఎస్ ఆర్వో, సిబ్బంది వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ పని పూర్తవుతోంది.ఎస్ ఆర్వో డాక్యుమెంట్ రైటర్లను ఏజెంట్లుగా పెట్టుకొని దందా సాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. మొత్తానికి పైసలిస్తే కానీ.. పనికావడం లేదు. పని త్వరగా పూర్తికావాలంటే అధికారుల చేతులు తడపాల్సిందే.అసలు ఎలాంటి రిస్క్ లేకుండా పేపర్ వర్క్ స్మూత్‌గా అయిపోవాలంటే మధ్యవర్తులను సంప్రదించాల్సిందే. ప్రతీపనికి రేటు ఫిక్స్ చేసి మరీ కార్యాలయ అధికారులు మధ్యవర్తులను నియమించుకుని అడ్డగోలుగా దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తంగా కోదాడ సబ్ రిజిస్ట్రేసన్ కార్యాలయంలో మూడు లంచాలు.. ఆరు అక్రమాలుగా అవినీతి వర్ధిల్లుతోంది. కార్యాలయంలో వివిధ సేవలకు సమయపాలన అంటూ లేకపోవడం గమనార్హం.భూముల దస్తావేజుల రిజిస్ట్రేషన్లు చేసేందుకు గరిష్టంగా 24 గంటల సమయం పడుతుండగా, కంప్యూటరైజ్డ్ ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) జారీకి గంట, అలాగే ఈసీ నకలు మ్యానువల్‌గా ఇచ్చేందుకు 24 గంటలు, పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్‌కు గంట, పెండింగ్ డాక్యుమెంట్లు ఇచ్చేందుకు ఒక రోజు, పెండింగ్ డాక్యుమెంట్లు సెక్షన్ 47-ఏ కింద జారీ చేసేందుకు 7 రోజులు, భూముల మార్కెట్ వాల్యువేషన్ సర్టిఫికేట్లు ఇచ్చేందుకు గంట సమయం కేటాయిస్తూ సిటిజన్ చార్టులో పేర్కొన్నారు. అయితే ఇవ్వన్ని నామమాత్రమే. అదనంగా ముడుపులు చెల్లిస్తేనే పనులు జరుగుతాయి. లేకుంటే రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని కోదాడ వాసులు పేర్కొంటుండటం గమనార్హం.చేయి తడపాల్సిందే..! సూర్యాపేట జిల్లా కోదాడ కేంద్రంలో ఇబ్బడి ముబ్బడిగా వెంచర్లు వెలుస్తున్నాయి. వీటికి ఎటువంటి అనుమతులులేవు. ఇది సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులకు కాసులు కురిపిస్తోంది. ప్లాట్‌కు రూ.10000 వేలు ఇస్తే చాలు, అభ్యంతరాలు లేకుండా,నిబంధనలను తుంగలో తొక్కి, ఎంచక్కా రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలో చేయి తడపందే ఏ పనీ జరగడం లేదు. అని జిల్లాలో గుసగుసలు ఇప్పటికైనా సూర్యాపేట జిల్లా అధికారులు స్పందించి అక్రమ రేజిస్ట్రేషన్లు చేస్తూ వసూళ్ళకి తెగబడుతున్న రిజిస్టర్ పై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్న కోదాడ ప్రజలు...(వేచి చూడండి మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కోదాడ అక్రమ వసూళ్ళ వివరాలు మరో ఎపిసోడ్ త్వరలో 3 )



మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# అంగట్లో ప్యాకేజ్ లో అమ్ముతున్న ఉప్పల్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సబ్ రిజిస్ట్రార్

-ఎంతో పట్టిష్టమైన రిజిస్ట్రేషన్ శాఖని అంగట్లో ప్యాకేజ్ లో అమ్ముతున్న ఉప్పల్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సబ్ రిజిస్టార్
-అక్రమ వసూళ్ళకి అడ్డగా మారిన ఉప్పల్ సబ్ రిజిస్టార్ వారి కార్యాలయం?
-కాసుల కోసమే రాబందుల్ల ఎదురుచూస్తున్న సిబ్బంది
-కార్యాలయం మాటున దుకాణాలు కలుసొస్తున్న ఆన్ లైన్ లొసుగులు
-వివాదం ఉంటే ఓ రేటు... లేకుంటే మరో రేటు
-ఉప్పల్ సబ్ రిజిస్టార్ కార్యాలయం కేంద్రంగా నిలువు దోపిడీ
-సబ్ రిజిస్టర్ పెట్టుకున్న సొంత రూల్స్ తెలవక నేరుగా పేపర్స్ తీసుకొని వెళితే మరి తప్పవు తిప్పలు ?
-భారీగా చేతి వాటం చూపిస్తున్న కార్యాలయ సిబ్బంది
-తూతూ మంత్రంగా జిల్లా అధికారుల పర్యవేక్షణ




స్టేట్ బ్యూరో ప్రత్యేక కధనం ఫిబ్రవరి 21 ( మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ):అక్రమ వసూళ్ళకి అడ్డగా మారిన ఉప్పల్ సబ్ రిజిస్టార్ వారి కార్యాలయం అక్రమవసూళ్ళే ద్యేయంగా పనిచేస్తున్న సబ్ రిజిస్టార్ కాసుల కోసమే రాబందుల్ల ఎదురుచూస్తున్న సిబ్బంది కార్యాలయం మాటున దుకాణాలు కలుసొస్తున్న ఆన్ లైన్ లొసుగులు వివాదం ఉంటే ఓ రేటు. లేకుంటే మరో రేటు ఉప్పల్ సబ్ రిజిస్టార్ కార్యాలయం కేంద్రంగా నిలువు దోపిడీ సబ్ రిజిస్టార్ పెట్టుకున్న సొంత రూల్స్ తెలవక నేరుగా పేపర్స్ తీసుకొని వెళితే మరి తప్పవు తిప్పలు భారీగా చేతివాటం



చూపిస్తున్న కార్యాలయ సిబ్బంది తుతూ మంత్రంగా జిల్లా అధికారుల పర్యవేక్షణ "అత్యంత పటిష్టమైన స్థిరాస్తి భద్రత కోసం ఏర్పాటు చేయబడిన విధానం రిజిస్ట్రేషన్ విధానం. ఈ రిజిస్ట్రేషన్ విధానంలో ఓ వ్యక్తి తనకంటూ సొంత అస్తిని ప్రభుత్వ రాజముద్రతో సగర్వంగా తనదంటూ చెప్పుకునేందుకు అన్ని విధాల ఇబ్బందులా చదువులేని వారు వస్తే చాలు, పులి తలలో జింక మెడ పెట్టినట్టే ఇది లేదు అది లేదు అంటూ వసూళ్ల ముడుపులు చెల్లించినట్లయితే.. ఒకలాగా లేని చో మరోలాగా అది ఏమి తెలవని అభాగ్యులు వారు చెప్పే ప్రాసెస్ తెలవదు అంటు మబ్బుగా చూసి అయ్యా మీరు ఏం అయినా చేయండి అన్నది మొదలు ప్రభుత్వానికి సంబంధించి పలు పన్నులు చెల్లించినప్పటికీ డాక్యుమెంట్ చార్జెస్ అని అది తక్కువ అయింది ఇది తక్కువ అయింది అని ముచ్చెమటలు పెట్టిస్తు నిస్సహాయతలో వున్న ఆ బాధితులు తప్పక కార్యాలయ సిబ్బందికి సైతం ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి. అదే ఎవరైనా వెంచర్ యజమాని వస్తే మాత్రం గంటలు గంటలుగా కూర్చో పెట్టుకొని




పనులు చక చక చేసి తనదేనంటూ చేసి పంపుతారు రాజ్యాంగంలో అందరూ సమానులే అని మరి ఇంకెప్పుడు గుర్తుంచుతారో అని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత రిజిస్టర్ పై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు... (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఎపిసోడ్ 2 అతి త్వరలో మీ ముందుకు)

# కబడ్డీ పోటీలకు ఎంపిక


నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి(కల్లూరు):సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన సంకబుద్ది అనిల్ యాదవ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల ఆదిలాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జిల్లా ప్రథమ స్థానం సాధించడంలో అనిల్ యాదవ్ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయి పోటీల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 25 మంది కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేసి వారికి ప్రాక్టీస్ మ్యాచ్ లు నిర్వహించగా అనిల్ కుమార్ తన ఆల్ రౌండర్ ప్రదర్శనతో తెలంగాణ పురుషుల సీనియర్ కబడ్డీ జట్టుకు ఎంపిక అయ్యాడు. ఈనెల 20 నుండి 23 వరకు ఒడిస్సా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. అనిల్ యాదవ్ నిరుపేద కుటుంబానికి చెందిన సంకబుద్ది గోపి పద్మల కుమారుడు. గోపి ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు.నిత్యం తల్లిదండ్రులు మెతుకుకై చేసిన పోరు అతడిని జాతీయ స్థాయిలో రాణించడానికి అవకాశం ఏర్పడింది. కబడ్డీ కూత అంటే కల్లూరు అనే గుర్తింపు ను సంకబుద్ది అనిల్ యాదవ్ జాతీయ స్థాయిలో నిలిపాడు. కబడ్డీ ఆటలో నిత్యం తండ్లాడుతూ కల్లూరు కు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తోటి క్రీడాకారులు అనిల్ యాదవ్ ఎంపిక పట్ల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# పేరుకే 'కిరాణం'.. లోపల మద్యం వ్యాపారం...

**-ఎమ్మార్పీ ధర కంటే అదనంగా బాదుడు**
**-అధిక ధరలతో మద్యం ప్రియుల జేబులు ఖాళీ**
**-మండలంలోని 100 పైగా బెల్ట్ షాపులు**
**-జాడ లేని అధికారుల తనిఖీలు**
**-పల్లెల్లో మద్యం వ్యాపారం మూడు క్వార్టర్లు, ఆరు ఫుల్ బాటిళ్లు అన్న చందంగా సాగుతుంది.**




మనప్రజాప్రతి//నిఆందోల్: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వహకులు యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘించి మద్యం విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు. పల్లెల్లో మద్యం వ్యాపారం మూడు క్వార్టర్లు, ఆరు ఫుల్ బాటిళ్లు అన్న చందంగా సాగుతుంది. నామ్ కే వాస్తేగా దాడులు చేస్తున్న ఆబ్కారీ పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని గల ఓ బైపాస్ రోడ్డులో ముందు కిరాణా దుకాణం నిర్వహిస్తూ లోపల బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారు. అటు ఆబ్కారీ ఇటు సివిల్ పోలీసులు 24 గంటల పాటు పెట్రోలింగ్ చేస్తున్నా బెల్ట్ షాపులను పట్టించుకోకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చాలా మంది ఉదయం కోడి కూయడంతోనే పెగ్గుల మీద పెగ్గులు తాగడం మొదలు పెడుతున్నారు. ఒక పక్క చాలా మంది వయోభేదం లేకుండా మద్యం తాగి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని మహిళలు మొత్తుకుంటున్నా ఆబ్కారీ పోలీస్ శాఖలో చలనం లేదని యువకులు ఆరోపిస్తున్నారు.




**గ్రామాల అభివృద్ధి పేరిట బెల్టుషాపుల నిర్వహణ?** అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాప్ లకు వేలం పాటలు నిర్వహిస్తున్నారు. బెల్ట్ షాప్ లు నిర్వహణ చేసే వారు సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జ్ లు ఏర్పాటు చేసుకుని బీర్లు విక్రయిస్తున్నారు. మద్యం తాగి చాలా మంది ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విచ్చలవిడిగా పెరుగుతున్న బెల్ట్ షాపు నిర్వాహకులు క్వార్టర్ పై 30/-రూ. లు, హాఫ్ పై 60/- రూ. లు ఫుల్ పై కనీసం 120/- రూ. లు బీర్ పై 50/-రూ.లు అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్ షాపుల్లో ఉండే ప్రతి ఒక బ్రాండ్ మద్యం బెల్ట్ షాపుల్లో ఉండటం గమనార్హం. ప్రతి ఒక్క గ్రామంలో గల్లీ గల్లీకి బెల్ట్ షాపులు వెలవటంలో ఆంతర్యమేంటో అర్థం కాని పరిస్థితి. ఒక్క మాటలో చెప్పాలంటే సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు కేవలం గుడుంబా స్థావరాలపైనే దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్ట్ షాపుల నిర్వాహకులను పెంచి పోషించినట్లుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రాల్లో రాత్రి సమయంలో మద్యం దొరుకదు కానీ గ్రామాల్లో ఏ మధ్య రాత్రి అయిన బెల్ట్ షాప్ తలుపు తట్టిన చాలు ఏ.టీ.ఏం లాగ కావలసిన మద్యం ప్రత్యక్షం అవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లు మద్యం ప్రియుల వ్యవహారం ఉంది. ఏది ఏమైనా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వాకంతో ప్రధానంగా యువత పెడ దారిలో పయనిస్తోంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును అబాసుపాలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో మధ్య రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వలన యువత మత్తులో ఏం చేస్తుందో కూడ అర్థం కాకుండా పోయింది. ఇటీవల మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన గోడవలే అందుకు నిదర్శనం.ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతోంది.అల్లాదుర్గం మండల కేంద్రంలో ఉన్న శ్రీ రేణుక మాత వైన్స్ నుండి మద్యం తెస్తుస్తున్నామని కిరాణా షాప్ యజమానులు అన్నారు.


**మాజీ ప్రజా ప్రతినిధులు సహకారం ?** మండలంలో పలు గ్రామాల్లో గతంలో ప్రజాప్రతినిధులే దగ్గర ఉండి మరీ వేలం పాటలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పెద్దాపుర్, చిల్వర్, మందాపూర్, బహిరన్ దిబ్బ, చేవెళ్ల, అప్పాజీపల్లి, వెంకట్రావుపేట్, కాయిదంపల్లి,లాంటి గ్రామాల్లో బెల్ట్ షాపుల కోసం బహిరంగ వేలం పాటలు నిర్వహించడం విశేషం. గ్రామాల్లో యథేచ్ఛగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నా ఆబ్కారీ, సివిల్ పోలీసులు పట్టించుకోవడం లేదు.

**ఎన్నికల కోడ్ ఉన్న ఆగని అమ్మకాలు..** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా గ్రామాల్లో బెల్ట్ షాప్ లలో యధావిధిగా అమ్మకాలు జరుగుతున్నాయి. ఇటు వైపు ఆబ్కారీ పోలీసులు తొంగిచూడడం లేదు. ఇప్పటికైనా కోడ్ ఉందని బెల్టుషాపులు ఆబ్కారీ పోలీసులు క్లోజ్ చేస్తారో లేక మనకు ఎందుకు అని వదిలేస్తారో వేచి చూడాలి.

**బెల్ట్ షాప్ ల గురించి వివరణ కోరగా..మెదక్ అబ్కారీ శాఖ సీఐ వెంకటేశ్వర్** అల్లాదుర్గం స్టేషన్ పరిధిలో గల పలు గ్రామ ల లో ఎక్కడ బెల్ట్ షాప్ లకు అబ్కారీ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. అల్లాదుర్గం సంబంధించిన గ్రామాల్లో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తే తనకు సమాచారం అందించాలని వెంటనే వాటిపై చర్యలు తీసుకుంటామని అబ్కారీ శాఖ సీఐ వెంకటేశ్వర్ తెలిపారు




---



## -జప్తి నాచారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వడ్లకొండ రవీందర్

మనప్రజాప్రతినిధి//కొండపక మండల్:-జప్తి నాచారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వడ్లకొండ రవీందర్సిడబ్ల్యూసి మెంబర్,ఐఎన్టియుసిఅధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో అతిధి హాస్పిటల్ గజ్వేల్ సౌజన్యంతో జప్తి నాచారం గ్రామంలో మంగళవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జె.వి.ఆర్ -సి.హెచ్.పి , జె.వి.ఆర్ డిస్పెన్సరీ లలో పని చేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మరియు పి.వి.ఎన్ ( సింగరేణి ) కాలనీ మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) గారికి ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సత్తుపల్లి నుండి సుమారు పన్నెండు మిలియన్ టన్నుల ( 12.4 ) బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం మరియు పలు సమస్యల పరిష్కారానికై వెంటనే జి.ఎం కార్యాలయం ప్రారంభించాలి. జే.వి.ఆర్ ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , కిష్టారం ఓసి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలి. సత్తుపల్లి సింగరేణిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా